

## బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతివ్వాలి


**- హోంమంత్రి మహమూద్ అలీ**

**టీ మీడియా, నవంబర్ 4, నర్సాపూర్ :**
బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి ముస్లింలు మద్దతు ఇవ్వాలని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పిలుపునిచ్చారు. నర్సాపూర్‌లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పాలనలో తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో హిందూముస్లింల మధ్య నిత్యం గొడవలు జరిగేవని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో హిందూముస్లింలు కలసిమెలసి జీవిస్తున్నారన్నారు. మిలాద్ ఉన్ నబీ, వినాయక నిమజ్జనోత్సవం ఒకేరోజు రావడంతో.. మిలాద్ ఉన్ నబీని వాయిదా వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ముస్లిం విద్యార్థుల కోసం ఎన్నో రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. విదేశాలలో చదివే పేద ముస్లిం విద్యార్థులకు రూ.20లక్షలు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేశారన్నారు. ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చి గౌరవిస్తుందని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.24 కోట్లు షాదీ ముబారక్ పథకం కింద అందజేయడం జరిగిందన్నారు. కేసీఆర్‌లాంటి మనిషి దేశంలో ఎవరూ లేరని.. కాంగ్రెస్ హయాంలో ఒక్క ముస్లిం వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ ముస్లింలకు సముచితస్థానం కల్పించి గౌరవించారన్నారు. రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తని.. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడుతున్నారని విమర్శించారు.

# స్వామివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సీఎం కేసీఆర్ సంతకాలు



**టీ మీడియా, నవంబర్ 4, సిద్దిపేట:**
జిల్లా కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామిని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ దర్శించుకున్నారు. వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో సీఎం కేసీఆర్ నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. కేసీఆర్ ఎన్నికల్లో నామినేషన్ వేసిన ప్రతిసారీ ఈ ఆలయంలో పూజలు చేసేందుకు వస్తుంటారు. ఈ నెల 9న గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో నామినేషన్లు వేయనున్నారు. అదే రోజు బీఆర్ఎస్ ఆశీర్వాద సభల్లో పాల్గొంటారు. కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం సీఎం కేసీఆర్‌కు, పార్టీకి సెంటిమెంట్‌గా మారింది. ఏ ఎన్నికలు వచ్చినా సీఎం కేసీఆర్ ఇక్కడ పూజలు చేసిన తర్వాతే నామినేషన్ వేస్తారు. ఎన్నికల వేళ సీఎం కేసీఆర్, హరీశ్ రావు తదితర పార్టీల నేతలు వెంకన్నను దర్శించుకుని స్వ మివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలు వేసి పూజలు చేస్తారు. కోనాయిపల్లి వెంకన్నకు సీఎం కేసీఆర్ పూజలు చేసిన ప్రతిసారీ కేసీఆర్ విజయం సాధించారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినందున 1989, 1994, 1999, 2001, 2004, 2009, 2014, 2018 ఎన్నికల సందర్భంగా ఈ ఆలయంలో పూజలు చేసి నామినేషన్లు వేశారు. అన్ని సందర్భాల్లోనూ విజయం సాధించాడు. 2001లో టీడీపీకి, శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసిన కేసీఆర్ ఆ తర్వాత ఈ ఆలయంలో పూజలు చేసి టీఆర్ఎస్ పార్టీని ప్రకటించడం మరో విశేషం.సిద్దిపేట:జిల్లా కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామిని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ దర్శించుకున్నారు. వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో సీఎం కేసీఆర్ నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. కేసీఆర్ ఎన్నికల్లో నామినేషన్ వేసిన ప్రతిసారీ ఈ ఆలయంలో పూజలు చేసేందుకు వస్తుంటారు. ఈ నెల 9న గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో నామినేషన్లు వేయనున్నారు. అదే రోజు బీఆర్ఎస్ ఆశీర్వాద సభల్లో పాల్గొంటారు. కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం సీఎం కేసీఆర్‌కు, పార్టీకి సెంటిమెంట్‌గా మారింది. ఏ ఎన్నికలు వచ్చినా సీఎం కేసీఆర్ ఇక్కడ పూజలు చేసిన తర్వాతే నామినేషన్ వేస్తారు. ఎన్నికల వేళ సీఎం కేసీఆర్, హరీశ్ రావు తదితర పార్టీల నేతలు వెంకన్నను దర్శించుకుని స్వ మివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలు వేసి పూజలు చేస్తారు. కోనాయిపల్లి వెంకన్నకు సీఎం కేసీఆర్ పూజలు చేసిన ప్రతిసారీ కేసీఆర్ విజయం సాధించారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినందున 1989, 1994, 1999, 2001, 2004, 2009, 2014, 2018 ఎన్నికల సందర్భంగా ఈ ఆలయంలో పూజలు చేసి నామినేషన్లు వేశారు. అన్ని సందర్భాల్లోనూ విజయం సాధించాడు. 2001లో టీడీపీకి, శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసిన కేసీఆర్ ఆ తర్వాత ఈ ఆలయంలో పూజలు చేసి టీఆర్ఎస్ పార్టీని ప్రకటించడం మరో విశేషం.



## కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం కేసీఆర్

**టీ మీడియా, నవంబర్ 4, సిద్దిపేట:**
బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేట జిల్లా కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న సీఎం కేసీఆర్‌కు మంత్రి హరీశ్ రావు స్వాగతం పలుకగా, అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రదక్షిణ చేసి.. వేంకటేశ్వరుడిని దర్శించుకున్నారు. పూజల అనంతరం వేదపండితులు ముఖ్యమంత్రికి తీర్థప్రసాదాలు అందిచారు. ఎన్నికల్లో నామినేషన్ వేసే ప్రతిసారి కేసీఆర్ ఈ ఆలయంలో పూజలు చేస్తూ వస్తున్నారు. ఈ నెల 9న గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో నామినేషన్లు వేయనున్నారు. అదేరోజు బీఆర్ఎస్ ఆశీర్వాదసభల్లో పాల్గొననున్నారు. కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం సీఎం కేసీఆర్, పార్టీకి సెంటిమెంట్‌గా ఉంది. ఏ ఎన్నికలు వచ్చినా ఇక్క డ పూజలు చేసిన తర్వాతే సీఎం కేసీఆర్ నామినేషన్ వే స్తారు. సీఎం కేసీఆర్, హరీశ్‌రావు , ఇతర పార్టీ నేతలు ఎన్నికల సమయంలో వెంకన్నకు దర్శనం చేసుకొని స్వా మివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. కోనాయిపల్లి వెంకన్నకు పూజలు చేసిన ప్రతిసారి సీఎం కేసీఆర్ కేసీఆర్‌కు విజయం వరించింది. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి 1989, 1994, 1999, 2001, 2004, 2009, 2014, 2018లో జరిగిన ఎన్నికల సమయంలో ఈ ఆలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేసి, నామినేషన్ వేశారు. అన్ని సందర్భాల్లోనూ విజయం సాధించారు. మరో విశేషం ఏమిటంటే, 2001లో టీడీపీకి, శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసిన కేసీఆర్.. ఆ తర్వాత ఈ ఆలయంలోనే పూజలు చేసి టీఆర్ఎస్ పార్టీని ప్రకటించారు.

## గాజా స్కూల్‌పై ఇజ్రాయెల్ దాడి : 20 మంది మృతి

**టీ మీడియా, నవంబర్ 4, గాజా:**
ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం పాలస్తీనాలోని గాజాలో రక్తపుటేరులు పారిస్తున్నది. ఇజ్రాయెల్ దాడులతో గాజా స్ట్రిప్‌లో అమాయక పౌరులు మరణిస్తున్నారు. గత నెల సెంట్రల్ గాజాలోని ఓ దవాఖానపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 500 మందికిపైగా మృతిచెందగా, మూడు రోజుల క్రితం జబాలియా శరణార్థి శిబిరంఉన్న అపార్ట్‌మెంటుపై జరిగిన వైమానిక దాడిలో 50 మందికిపైగా మృత్యువాతపడ్డారు. తాజాగా గాజాలోని ఓ స్కూల్‌పై మోర్టార్ షెల్స్‌తో ఇజ్రాయెల్ దాడి చేసిందని, దీంతో 20 మంది చనిపోయారని, డజన్ల కొద్ది గాయపడ్డారని హమాస్ నేతృత్వంలోని పాలస్తీనా ప్రభుత్వం ప్రకటించింది. ఉత్తర గాజాలోని అల్ సఫ్టవే ప్రాంతంలో ఉన్న ఓ స్కూల్‌లో శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారని, ఆ పాఠశాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించిందని హమాస్ ఆరోపించింది. దీంతో 20 మంది మరణించారని వెల్లడించింది. గాయపడిన వారిని అల్-షిఫా హాస్పిటల్‌కు తరలించామని చెప్పింది. కాగా, శుక్రవారం ఓ అంబులెన్స్‌పై ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడి చేసింది. దీంతో 15 మంది అక్కడికక్కడే మరణించారు. మరో 60 మంది గాయపడ్డారు.

## నేపాల్‌లో భారీ భూకంపం : 128 మంది మృతి

**టీ మీడియా, నవంబర్ 4, కఠ్మండూ:**
హిమాలయ దేశం నేపాల్‌లో భారీ భూకంపం వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రివేళ 11.32 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత 6.4గా నమోదయిందని నేషనల్ ఎర్త్‌క్వేక్ మెజర్‌మెంట్ సెంటర్ తెలిపింది. జాజర్‌కోట్ జిల్లాలోని లామిదండా ప్రాతంలో భూకంప కేంద్రం ఉన్నదని వెల్లడించింది. భూఅంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని పేర్కొంది. నెల రోజుల వ్యవధిలో నేపాల్‌లో భూకంపం రావడం ఇది మూడోసారి. భూకంపం ధాటికి చాలా ఇండ్లు నేలమట్టమయ్యాయి. పలు ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఇప్పటివరకు 128 మంది మరణించారని అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతుల్లో జాజర్‌కోట్ జిల్లాకు చెందినవారు 34 మంది ఉండగా, పశ్చిమ రుకుమ్ జిల్లాలో మరో 35 మంది ఉన్నారు. కాగా, మృతుల కుటుంబాలకు నేపాల్ ప్రధాని పుష్ప కమల్ సంతాపం తెలిపారు. దేశంలోని మూడు భద్రతా సంస్థలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయని, బాధితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. దైలేఖ్, సల్యాన్, రొల్పా జిల్లాల్లో కూడా పలువురు మృతిచెందారని, ఆస్తి నష్టం సంభవించిందని చెప్పారు.



## ప్రతిరోజు మృత్యువుతో పోరాటం


### నేలరాలిన గీత కార్మికుడు

**టి మీడియా, నవంబర్ 4, ఓదెల :**
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కొమిరే గ్రామానికి చెందిన రంగు రాయమల్లు గౌడ్ అనే గీతా కార్మికుడు వృత్తి లో భాగంగా తడి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి మరణించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నల్లగొనీ వెంకటేష్ గౌడ్ మరియు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ.. జీవిత పర్యంతం రెక్కలు ముక్కలు చేసుకుని బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తూ దాదాపుగా 58 సంవత్సరాలుగా గీతవృత్తిని నమ్ముకొని బతుకుతున్న రాజమల్లు గౌడ్ ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇటు వృద్ధాప్యంలో కూడా తానేవ్వరికి భారం అవ్వకూడదని తను నమ్ముకున్న కుల వృత్తినే జీవనోపాధిగా గడుపుతున్న తరుణంలో కాలం కన్నెర్ర చేసింది, విధి చిన్నచూపు చూసింది,ఉపాధి లేక ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులు లేక ఈరోజు ఎన్నో కుటుంబాలు తాటి చెట్టు పైనుండి పడి ఇంటి పెద్దలు కోల్పోయి వీదిన పడుతున్నాయి,గీతా కార్మికులకు ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెప్పే ఈ ప్రభుత్వం కనీసం వృత్తి నైపుణ్యంలో భాగమైన సేఫ్టీ మెజర్మెంట్స్ ని అందించకుండా గీత వృత్తిని నానాటికి అనచివేస్తున్నాయి,ఈరోజు రాజమల్లు లాంటి నిరుపేదల చావుకి కారణమైంది,
ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని అత్యంత ప్రమాద భరితమైన వృత్తిగా పరిగనించబడుతున్న గీత వృత్తిలో సాంకేతిక నైపుణ్యతలు తీసుకువచ్చి గీత కార్మికుల ప్రాణాల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది,తక్షణమే ప్రభుత్వం స్పందించి బాధితునికి ఎక్స్గ్రేషియా మరియు తక్షణ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు, బాధిత కుటుంబానికి మోకుదెబ్బ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రాజమల్లు గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు.

## భారత్‌లో పెరిగిన నిరుద్యోగం

కల్పన దేశంలో జరగటం లేదని వారు చెప్తున్నారు. కేంద్రం అనుసరిస్తున్న అస్తవ్యవస్థ ఆర్థిక విధానాలే ఇందుకు కారణమవుతున్నాయని వారు అంటున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ యువత తీవ్రంగా నష్టపోయే ప్రమాదమున్నదని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం జరగబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు.. వచ్చే ఏడాది దేశంలో షెడ్యూల్ ప్రకారం జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ బిజెపికి దేశ యువత నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని, అది ఆ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని విశ్లేషకులు, నిపుణులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత రేషన్ పథకం మరో అయిదేళ్లు పొడిగించిన మోడీ



**టీ మీడియా, నవంబర్ 4, ఛత్తీస్‌గఢ్ :**
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన ప్రకటన చేశారు. ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లపాటు పొడిగిస్తున్నట్లు ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో ప్రధాని ప్రకటించారు. దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందించే పథకాన్ని వచ్చే ఐదేళ్లపాటు బీజేపీ ప్రభుత్వం పొడిగించాలని నిర్ణయించుకున్నట్లు మోడీ తెలిపారు. మోసం తప్ప పేదలకు కాంగ్రెస్ ఎప్పుడూ ఏమీ ఇవ్వలేదని మోడీ అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదలను గౌరవించ లేదన్నారు. పేదల బాధలు వారికి ఎప్పుడూ అర్థం కావన్నాడు. అందుకే కాంగ్రెస్.. అధికారంలో ఉన్నంత కాలం పేదల హక్కులను దోచుకుని తిని నాయకులంతా తమ ఖజానాను నింపుకున్నారంటూ మండి పడ్డారు. 2014లో ప్రభుత్వం వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. పేదరికాన్ని నిర్మూలించగలమని విశ్వాసం కలిగించామన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో 13.5 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని మోడీ అన్నారు. పేదరికం నుంచి బయటపడిన వారే నేడు మోదీకి కోట్లాది దీవెనలు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవాడు తన పేదరికాన్ని అంతమొందించే అతిపెద్ద సైనికుడిగా మారి మోడీకి తోడుగా ఉండేలా కొత్త విధానాలను రూపొందించామన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎంతో ఓర్పు, నిజాయితీతో పని చేసింది. మోడీకి ప్రజా సేవకుడు.. మీ అందరికీ సోదరుడు.. అతనో పేదవాడని అభివర్ణించుకున్నాడు. దేశంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా పేదలకు ఉచిత రేషన్ అందేలా బీజేపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ప్రధాని అన్నారు. అందుకే వన్ నేషన్-వన్ రేషన్ కార్డ్ సౌకర్యం కల్పించామన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం దేశంలోని 80 కోట్ల మంది కోవిడ్ సమయంలో పేద ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామని, 28 నెలల్లో ప్రభుత్వం పేదలకు ఉచిత రేషన్ కోసం రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు.

# 39 మంది కాంగ్రెస్ నేతల బహిష్కరణ వేటు

**టీ మీడియా, నవంబర్ 4, హైదరాబాద్ :** మధ్యప్రదేశ్‌లో ఎలాగైనా అధికారంలోకి రావాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్‌ను రెబల్స్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ క్రమంలోనే 39 నేతలపై ఆ పార్టీ అధిష్ఠానం కఠిన చర్యలకు ఉపక్రమించింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసి.. ఆరేళ్ల పాటు బహిష్కరణ వేటు వేసింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు కమల్‌నాథ్, ఉపాధ్యక్షుడు రాజీవ్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఉద్దేశంతోనే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. బహిష్కరణకు గురైన నేతల్లో కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. మరికొందరు బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ (బీఎస్పీ), సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) తరఫున పోటీ చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. మాజీ ఎంపీ ప్రేమ్‌చంద్ గుడ్డూ, మాజీ ఎమ్మెల్యేలు అంతార్ సింగ్ దర్బార్, యద్వేంద్ర సింగ్, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అజరు సింగ్ యాదవ్, సీనియర్ నేతలు నజీర్ ఇస్లామ్, అమిర్ అక్వీల్ తదితరులు బహిష్కరణకు గురైన నేతల్లో ఉన్నారు. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి..ఫలితాలు వెల్లడించనున్నారు.

# వైరా ఆయకట్టు రైతులకు ఎంపి నామ బరోసా

**- భారీగా తరలి వచ్చిన రైతులు**


**-1 టి ఏం సి నీరు ఇప్పించండి అంటూ వినతి**

**- స్పందించిన ఎంపి వెంటనే,కలెక్టర్,**

**ఈఎన్‌సికి ఫోన్,చర్చలు**

**- ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లడానికి హామీ**

**ఖమ్మం:** మీ వల్లనే గతం లోనూ మా ఆయకట్టు కు నీరు విడుదల చేశారు.రెండు తడులు అవసరం..మీరు అయితే నే సమస్య పరిష్కారం అవుతుంది అంటూ ప్రత్యేకముగా ఆటోలు, ఇతర వాహనాల్లో భారీగా తరలి వచ్చిన వైరా ఆయకట్టు రైతులు ఖమ్మం లోని ఎంపి నామ నాగేశ్వర. రావు ఇంటికి వచ్చి వినతి పత్రం అంద చేశారు.25 వేల ఏకరాలు ఎండి పోయే పరిస్థితి ఉంది అని వాపోయారు. వెంటనే స్పందించిన ఎంపి నామ కలెక్టర్ తో మూడు సార్లు ఫోన్ లో చర్చ లు జరిపారు.అనంతరం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ మురళీధర్ తోను మాట్లాడా రు. నీళ్ల ఇబ్బంది ఉన్న ఉన్న పంటలను కాపాడాలి అని రైతులు ఎదుట నే ఫోన్ చేసి కోరారు. పెద్ద యెత్తున రైతులు వచ్చిన విషయం వివరించారు. అనంతరం ఎంపి నామ మాట్లాడుతూ పై నుండి నీళ్ల ఇబ్బంది ఉంది అని, అయినా ఉన్న పంట కాపాడే ప్రయత్నం చేస్తాం అని అన్నారు.ఆదివారం కొత్తగూడెం ,ఖమ్మం సభలకు వచ్చే ముఖ్యమంత్రి కేసి అర్ తో కలసి కొత్త గూడెం నుండి ఖమ్మం హెలికాప్టర్ లో వచ్చే సందర్భం లో సమస్య గురించి వివరిస్తాను అని హామీ ఇచ్చారు. కేసీఆర్ సి ఏం గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సాగునీటి కష్టాలు చాలా వరకు తిరాయని అన్నారు..సీతారామ ప్రాజెక్టు ఒక్కటీ పూర్తీ అయితే తెలంగాణ లో వైరా తో సహ ఎక్కడ సాగునీటి ,త్రాగు నీటి కష్టాలు ఉండవు అన్నారు. కేసి అర్ నీ మరోసారి అస్వీరధించి నూరుశాతం సాగునీరు ఇబ్బందులు లేకుండా చేసుకొందమన్నరు .ఈ సందర్భంగా రైతులు తో ఆత్మీయ కార్యక్రమం నిర్వహించిన ఎంపి నామ రైతు కుటుంబాలు పిల్లలు ,వారి చదువు,ఉద్యోగం ఉపాధి గురించి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమం లో వైరా మండల బి అర్ ఎస్ అధ్యక్ష లు బాణాల



వెంకటేశ్వర్లు, మోరం పూడి ప్రసాద్ రావు,చిత్త రు సింహాద్రి యాదవ్, తోట కూరి పిచ్చయ్య, చీకటి రాంబాబు, భాణాల కృష్ణమాచార్యులు,తోటకూరి రామయ్య ,తాటి పూడి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హామీలకు మళ్ళీ మోసపోవద్దు



కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**టీ మీడియా, నవంబర్ 4,నల్గొండ :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నల్గొండ పట్టణంలోని 18, 19, 42 వార్డులలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి కోమటిరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు.కాలనీలలో కోలాటాలతో పార్టీ శ్రేణులు, ప్రజలు కోమటిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 18 వార్డు అమూల్య కాలనీలో మహిళతో కలిసి కోమటిరెడ్డి కోలాటం ఆడారు. అనంతరం గడపగడపకు వెళ్లి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఈసారి ఆరు గ్యారంటీ స్కీములతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను తన మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వీటన్నింటిని కచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఎన్నికల ముందు మరోసారి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ దత్తత పేరుతో నలగొండ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించాడని అన్నారు. ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ధ్వజమెత్తారు.సీఎం కేసీఆర్ మళ్ళీ వచ్చి మోసపూరిత హామీలతో పట్టణ ప్రజలను మోసం చేయాలని చూస్తాడని, ఈసారి మళ్లీ మోసపోతే గోసపడతామని అన్నారు.
బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను తిప్పి కొట్టాలన్నారు. తన హయాంలోనే నల్గొండ నియోజకవర్గ అభివృద్ధి చెందిందని అన్నారు.బిఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఏ స్థాయిలో ఉన్న తనకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండను మర్చిపోనని అన్నారు. గతంలో మిగిలిన పనులను తోపాటు ఆరు గ్యారంటీ స్కీములను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. సిద్దిపేట,సిరిసిల్లను మించి అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 18 వ వార్డు కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్, 19 వార్డు కౌన్సిలర్ గణేష్, సూరెడ్డి సరస్వతి, ఏడు దొడ్ల వెంకటరామిరెడ్డి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సింహం లాంటోడు.. సింగిల్‌గానే వస్తాడు

**- మంత్రి కేటీఆర్**

**టీ మీడియా, నవంబర్ 4, హైదరాబాద్ :**
ముఖ్యమంత్రి కేసీఆర్ సింహం లాంటోడు.. సింగిల్‌గానే వస్తాడు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ జలవిహార్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఒక బక్క పలుచని కేసీఆర్.. ఆయన ఉన్నదే 52 కిలోలు.. ఆయనను ఢీకొట్టేందుకు అందరూ ఒక్కటైతున్నారు. కేసీఆర్‌ను ఓడించడమే నా జీవిత లక్ష్యమని షర్మిల ప్రకటించారు. అందుకే నేను తప్పుకుంటున్నా కాంగ్రెస్‌కు ఓటేయండి అని షర్మిల స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇక చాలా మంది ఒక్కటి అవుతున్నారు. ఇవాళ ఒక్కటి మాత్రం పక్కా.. 2014లో ఎవర్నీ నమ్ముకోలేదు.. ప్రజలను నమ్ముకున్నాం. 2018లో కూడా ఎవర్నీ నమ్ముకోలేదు. ప్రజలనే నమ్ముకున్నాం. 2023లో కూడా ప్రజలన్ని నమ్ముకుంటున్నాం. మిమ్మల్ని మన్ముకుంటున్నాం. సినిమా డైలాగ్ చెప్పాలంటే.. సింహం ఎప్పుడూ సింగిల్‌గానే వస్తది. కేసీఆర్ సింహం లాంటోడు.. సింగిల్‌గానే వస్తడు.. మాకు విశ్వాసం ఉంది. మీ మీద, ప్రజల మీద విశ్వాసం ఉంది. మా పని మీద మాకు విశ్వాసం ఉంది.



పని చేశాం కాబట్టి బరాబర్ ఓట్లు అడుగుతాం. తప్పేముంది అని కేటీఆర్ అన్నారు. న్యాయవాదులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిన వాడు.. కరోనా సమయంలో కాపాడుకున్నవాడు. 250 మంది అడ్వకేట్లకు సముచిత గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి ఎవరి మీదనో ఆధారపడి ఎందుకు ఉండాలి. మోదీ, అమిత్ షా, 16 మంది ముఖ్యమంత్రులు, ఇక కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ, సోనియా, ప్రియాంక గాంధీ అంత మంది వస్తున్నరు మా మీదికి. కేసీఆర్ మన నాయకుడు.. కేసీఆర్ లాంటి నాయకుడు ఉంటేనే ఈ తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.
తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులకు ధీటుగా అడ్వకేట్లు పని చేశారు. ఉస్మానియా గేట్లను బద్దలుగొట్టి విద్యార్థులకు మద్దతు తెలిపింది న్యాయవాదులే. ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడికి కేసీఆర్ పిలుపునిస్తే బారికేడ్లు ఎక్కి పోరాటం చేశారు. కొన్ని అనుభవాలు మరిచిపోలేనివి. ఉద్యమంలో భాగంగా సాయంత్రం రైల్ రోకో తర్వాత మౌలాలిలో అరెస్టు చేస్తే, రాత్రి ఒంటి గంటకు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచేందుకు, తార్నాక ప్రాంగణంలోని రైల్వే జడ్జి వద్దకు తీసుకెళ్లారు. ఫైనల్‌గా ఉద్యమ వేడికి జడిసి ఆ న్యాయమూర్తి అన్యాయం చేయకుండా న్యాయం చేసి బెయిల్ ఇచ్చి ఇంటికి పంపించాడు. తెలంగాణ ఉద్యమంలో మాకు మనోస్థైర్యం ఇచ్చారు. న్యాయస్థానాల్లో ఒక్క పైసా ఆశించకుండా మాకు అండగా నిలబడ్డ న్యాయవాదులకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.